

రణస్థలం ఫిబ్రవరి10 (యదార్థవాది)

అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం ఎచ్చెర్ల నియోజక వర్గం రణస్థలం మండలం సంచాం గ్రామ సచివాలయం పరిధిలోని పున్నానపాలెంపెసరపాలెం గ్రామాల్లో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. నూట యాభై రెండవ రోజు కార్యక్రమంలో మూడువందల యాభై గడపల ప్రజలను నేరుగా కలిసేందుకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించడమే తమ లక్ష్యమని,మూడేళ్లలో గడప గడపకు సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, ఆయా పథకాలతో మూడేళ్లుగా కలిగిన లబ్ధిని ప్రజలకు తెలియజేశారు. స్థానికంగా సమస్యలను ప్రజలతోనే అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఏ గడపకు వెళ్లినా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పేద,బడుగు,బలహీన వర్గాలకు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అంది ఆగదని స్పష్టం చేశారు.అనంతరం సచివాలయ సిబ్బంది,వాలంటీర్లతో సమావేశమై దిశానిర్దేశం చేశారు.ఏ ఒక్క అర్హుడికి పథకాలు రాకుండా ఉండే పరిస్థితి ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ టొంపల సీతారాం,మండల పార్టీ అధ్యక్షులు మహంతి పెద్దరాము నాయుడు,జే.సి.యస్ మండల ఇంచార్జి చిల్ల వెంకటరెడ్డి,వైస్ సర్పంచ్ మైలపల్లి కామరాజు,నాయకులు గొర్లె అప్పల నర్సు నాయుడు,టెలికాం డైరెక్టర్ బడి రాంబాబు,సంచాం పంచాయతీ సర్పంచ్ రెడ్డి సూర్యకాంతం,సర్పంచ్ ప్రతినిధి రెడ్డి రాము,సంచాం పంచాయతీ నాయకులు పున్నాన లక్షుము నాయుడు,పున్నాన శ్రీను,వైస్ సర్పంచ్ పున్నాన సరోజని,రెల్లి అప్పలనాయుడు, ఇప్పిలి రమణ,నరవల సూరయ్య,రెడ్డి రామకృష్ణ నాయుడు, పతివాడ అప్పల నాయుడు,రెడ్డి ఆనంద్, మీసాల దాలినాయుడు, మీసాల రాము రెడ్డి సూరపు నాయుడు,పప్పల వెంకినాయుడు, సంచాం పంచాయతీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు ,రణస్థలం మండలం సర్పంచ్లు,ఎంపీటీసీలు,రణస్థలం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రణస్థలం మండలం అధికారులు ఇంచార్జి ఎంపీడీఓ ధనుంజయరావు,ఎలక్ట్రికల్ ఏ.ఇ. శ్రీనువాసరావు ఏపీవో శ్రీనువాసరావు పంచాయతీ సెక్రటరీ వీఆర్వో గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు అంగన్వాడీ టీచర్స్ ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది రణస్థలం మండలసర్పంచ్లు, ఎంపీటీసీలు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గున్నారు.

# రోడ్డున పడ్డ టోల్ ప్లాజా కార్మికులు

శ్రీకాకుళం,ఫిబ్రవరి10 (యదార్థవాది)

రోడ్డున పడ్డ చిలకపాలెం టోల్ ప్లాజా కార్మికులను ఉపాధి కల్పించి ఆదుకోవాలని,లేకుంటే ఫిబ్రవరి 15వ తేదీన నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆఫీసు వద్ద నిరవధిక ధర్నా చేస్తామని సి.ఐ.టి.యు.జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజేశ్వర రావు హెచ్చరించారు.తొలగించిన చిలకపాలెం టోల్ ప్లాజాలో 2007 నుంచి పనిచేస్తున్న 106 మంది కార్మికులను మడపాం, నాతవలస టోల్ ప్లాజాల్లో వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకపాలెం టోల్ ప్లాజా 2022 డిసెంబర్ 7న ఎత్తివేసి ఇక్కడి ఆదాయం నాతవలస, మడపాం టోల్ ప్లాజాల్లో సర్దుబాటు చేసిన నేషనల్ హైవే అధికారులు 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న 106 మంది కార్మికులను పట్టించుకోకుండా రొడ్డున పడేయడం అన్యాయం అని అన్నారు. నేషనల్ హైవే అధికారులు 106 మంది కార్మికులను 2 టోల్ ప్లాజాల్లో సర్దుబాటు చేసి విధుల్లో కొనసాగించాలని, గ్రాట్యూటీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రోడ్డున పడ్డ కార్మికులను ఆదుకోవాలని, కార్మికుల సమస్య పరిష్కరించాలని కోరుతూ అధికారులను, స్పీకర్, జిల్లా మంత్రి, ప్రజా ప్రతినిధులను కలిసి విన్నవించినా నేటికీ ప్రభుత్వంలో చలనం లేదని విమర్శించారు. కార్మికులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అర్ధాంతరంగా కార్మికులను రోడ్డున పడేస్తే వారి కుటుంబాలు ఏ విధంగా బ్రతకాలని, వారి పిల్లలు స్కూల్ ఫీజులు ఏ విధంగా చెల్లించాలని ప్రశ్నించారు. దేశం కోసం సరిహద్దులలో కాపలా కాసిన మాజీ సైనికులు పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వానికి ప్రశ్నించారు. నేషనల్ హైవే అధికారుల తీరుకు నిరసనగా విశాఖపట్నం ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం ఎదుట ఫిబ్రవరి 15న నిరవధిక ధర్నా ప్రారంభించి అక్కడే వంటావార్పు చేసుకొని సమస్య పరిష్కారం అయ్యే వరకు అక్కడే నిరసన కొనసాగించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ పరిపాలనాధికారి బి. రాజేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా చిలకపాలెం టోల్ ప్లాజా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డి.వి.నర్సింహులు వి. వెంకటరమణ, యే.వి.ఆర్.మూర్తి, టి.అప్పారావు,పి.రాము, బి. రాజేశ్వరరావు, మురళీ, శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రికి ముస్తాబవుతున్న ఆలయాలు

హబ్సిగూడ ఫిబ్రవరి 10
(యదార్థవాది)



హబ్సిగూడ కాకతీయ నగర్ లోని శ్రీ మహంకాళి శ్రీరామ మందిరంలో ఈనెల 17వ తేదీ శుక్రవారం నుంచి 19వ తేదీ ఆదివారం వరకు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, ఆలయ అర్చకులు ఏ మల్లికార్జున శాస్త్రిలు తెలిపారు. 17వ తేదీ శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు లక్ష్మీ గణపతి సహిత రుద్ర హెూమం 18వ తేదీ శనివారం మహాశివరాత్రి తెల్లవారు జామున 4 గంటలకు సామూహిక మహన్యాస పూర్వక శు ద్రాభిషేకాలు ఉదయం 5 గంటల నుండి ఒంటిగంట వరకు రుద్రాభిషేకాలు, మధ్యాహ్నం ఒకటిన్నరకు అలంకరణ, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరుగుతుందని వివరించారు. రాత్రి 9 గంటలకు స్వామివారి కళ్యాణం రాత్రి 12 గంటలకు లింగోద్భవకాల రుద్రాభిషేకాలు నిర్వహించబడునని తెలిపారు. 19వ తేదీ ఆదివారం పూజ కార్యక్రమం నిర్వహిస్తామని వారు వెల్లడించారు. మహంకాళి రామ మందిరం నాగ రామలింగేశ్వర శివాలయంలో అర్చకులు బ్రహ్మశ్రీ అయినవోలు మల్లికార్జున శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించే పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లను ఆలయ క్లర్క్ శ్రీనివాసచార్యులు ముందుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేస్తున్నట్లు వారు వెల్లడించారు.

# ప్రమాద బాధితులను... పరామర్శించిన పద్మావతి రెడ్డి



అనంతగిరి ఫిబ్రవరి 10 (యదార్థవాది)

మండల పరిధిలోని చనుపల్లి గ్రామం లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన పెరుమాళ్ళ రమణ, రేణుక, కళావతి, సరోజినిని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ టౌన్ పార్టీ అధ్యక్షుడు వంగవీటి రామారావు అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి చన్నుపల్లి గ్రామ శాఖ మధుసూదన్ రెడ్డి కోదాడ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



పాయకరావుపేట ఫిబ్రవరి 10 (యదార్థవాది)

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం కేంద్రంలోని ప్రధాన రహదారి నిర్మాణం విస్తరణకు చర్యలు ప్రారంభమయ్యాయి.ఆ దిశగా అదికారులు సర్వే చేపట్టారు. ప్రజా ప్రతినిధులు రోడ్డు నిర్మాణం పై దృష్టి పెట్టిన నేపథ్యంలో ఉన్నతాధికారులు ఇటీవల సమీక్ష నిర్వహించారు. వై జంక్షన్ నుండి గౌతమి సెంటర్ వరకు రెవెన్యూ ఆర్ అండ్ బి పంచాయతీ సిబ్బంది సర్వే చేపట్టారు. మరలా రోడ్డు కొలతలు మార్జిన్ను తీసుకుంటున్నారు. రోడ్డు పక్కన చిన్న వర్తకులు కోర్టును ఆశ్రయించడం వల్ల రోడ్డు నిర్మాణం ఆలస్యమైంది. సర్వే నివేది కలో ఉన్నదాన్ని అధికారులు ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. అధికారుల అందరూ సహకారంతో రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# వైద్య శిబిరానికి విశేష స్పందన



గజపతినగరం ఫిబ్రవరి 10 (యదార్థవాది)

గజపతినగరం మండలంలోని లోగిషా గ్రామంలో శుక్రవారం 104 నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణ రెడ్డి 55 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఈవో సంతోష్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కోరుకొండ ఫిబ్రవరి 10 (యదార్థవాది)

జాతీయ డి వార్మింగ్ డే సందర్భంగా కోరుకొండ మండలంలోని రాజమహేంద్ర వరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న వికాస్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు ఐపీఎ స్టూడెంట్స్ ఫారం ఆధ్వర్యంలో మధురపూడి గ్రామమునందు గ్రామస్తులందరికీ మాత్రలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు గ్రామస్తులందరికీ ఆల్ బెండ్ జోల్ మాత్రల ప్రాముఖ్యతను వాటి ఉపయోగం తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుమలత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. మురళీధర్, పి వాసు బాబు, జాన్ కృపాకరన్, బాలాజీ, మౌనిక,ఫార్మా విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పవిత్రతను కాపాడాలి

## ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు జక్కంపూడి సూచన



కోరుకొండ ఫిబ్రవరి 10 (యదార్థవాది)

మన ఆధ్యాత్మిక వారసత్వ సంపద అయిన ఆలయాల పవిత్రతను కాపాడటానికి ధర్మకర్తల మండలి సభ్యులు కృషిచేయాలని రాజానగరం ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా పిలుపునిచ్చారు. అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామిదేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన తాడి రజని హరిశ్చంద్ర ప్రసాద్ రెడ్డి,ద్వారకాతిరుమల ధర్మకర్తల మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన నాళం కృష్ణ వీర సుబ్బలక్ష్మి శుక్రవారం రాజమహేంద్రవరంలో ఎమ్మెల్యే రాజాను మర్యాదపూర్వకంగా కలుసుకుని, కృతజ్ఞతలు తెలిపారు.ఈసంధర్భంగా రాజా మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వము చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పార్టీ పరంగా చేపడుతున్న కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతర పాలకమండలి సభ్యులను ఎమ్మెల్యే రాజా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించండి

## -ఎంఈఓ సలీం షరీఫ్



అనంతగిరి ఫిబ్రవరి 10
(యదార్థవాది)

మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు.శుక్రవారం అనంత గిరి మండలంలోని గొంద్రియాల ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి పథకం లో భాగంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల ,మంచి నీటి సంపు నిర్మాణ పనులను పరిశీలించారు.పనులు వేగవంతం గా పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యాలు అందుబాటు లోకి తేవాలన్నారు. పనుల్లో జాప్యానికి కారణాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోవారి వెంట ప్రధానోపాధ్యాయులు ఎన్.సుధాకర్, ఉపాధ్యాయులు మల్లి కార్జున్ రావు,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన

## - టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్



రాజోలి ఫిబ్రవరి 10 (యదార్థవాది)

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సీజనల్ వ్యాధులను దూరం చేయవచ్చని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్ తెలిపారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం లో భాగంగా ఆయన మండల కేంద్రము లోని రాజోలి గ్రామంలో లార్వా సర్వే నిర్వహించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం డ్రై డే ను పాటించాలని , గుంతల లో మురికి నీరు నిల్వ లేకుండా చూసకోవాలి అని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రుడ్ ఆయిల్ ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని ఆయన చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆయన అన్నారు. వారానికి ఒక సారి నీటి పాత్రలనులను శుభ్రపరచి నీటిని నింపుకోవాలి అని ఆయన అన్నారు. ఇండ్ల లో వాడే కులర్స్, ఫ్రీజ్, ఏ సీ లలో నీరు నిల్వ లేకుండా ఏపటికప్పుడు శుభ్రపరచుకొని ఉండాలని ఆయన చెప్పారు. దోమలు రాకుండా ఇంటి కిటికీలకు,తలుపులకు జాలి అమర్చలని , ఆయన అన్నారు. ఇంటి పరిసరాలలో చిన్న నీటి నిలువ గుంతలను నీరు నిల్వ లేకుండా పూడ్చి వేయాలన్నారు. అలాగే పెద్ద నీటి నిలువ గుంటలు ఉంటే, వాటిలో వాడిన ఇంజన్ ఆయిల్ పోయాలని, లేదా ఆయిల్ బాల్స్ ను వేయాలని, దాని వలన నీటి పై నూనె పొర ఏర్పడి, దోమలు గ్రుడ్లు పెట్టటానికి వీలుకాదని, ఒక వేళ దోమలు వాటి పైన వాలితే చనిపోతాయని ఆయన తెలిపారు. కాళ్లు చేతులుదోమలు కుట్టకుండా అందరూ నిండు దుస్తులు ధరించాలని, ఇళ్ళలో దోమలు రాకుండా ఆల్ ఔట్, గుడ్ నైట్ లను గానీ వాడాలని, దోమలు కుట్టకుండా ఉండాలంటే దోమలు పుట్టకుండా చేయాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ జయప్రకాశ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ లు ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి వెలుగును వినియోగించు కోవాలి

### ఎంపిటిసి శైలజా రెడ్డి,సర్పంచ్ కోటమ్మ



**బయ్యారం, ఫిబ్రవరి 10 (యదార్థవాది)**: స్థానిక మండల కేంద్రం గ్రామపంచాయతీ నందుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపీటీసీ శైలజ రెడ్డి సర్పంచ్ కోటమ్మ అన్నారు. స్థానిక గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం సందర్శించి కంటి వెలుగు పరీక్షల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానికమేజర్ గ్రామపంచాయతీ నందు నిర్వహిస్తున్న కంటి పరీక్షలను ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని, వైద్య పరీక్షలు చేసినవారికి కంటి అద్దాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి చందు, సిహెచ్ఓసన,ఏఎన్ఎంలు ఆశవర్కర్స్తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అల్పాహారం

### ఎంపిపి పద్మావతి దంపతులకు అభినందనల వెల్లువ



**మదనాపురం, ఫిబ్రవరి 10 (యదార్థవాది)** ప్రతి సంవత్సరం శ్రీశైలం వరకు పాదయాత్రగా వెళ్లే శివ స్వాములకు మదనాపురం మండల ఎంపిపి జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ దంపతులు అల్పాహారం బిక్షను ఏర్పాటు చేస్తున్నట్లు మదనాపురం గ్రామస్తులు వెల్లడిస్తున్నారు.మండల కేంద్రంలోనిఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం నాటీ నుండి పదిహేను రోజుల పాటు మహాశివ రాత్రి సందర్భంగా నడక సాగించే స్వాముల కోసం బిక్ష ఏర్పాటు జరుగుతుందని శివ స్వాములందరు సద్వినియోగం చేసుకోవాలని పద్మావతి వెంకట్ నారాయణ కోరారు. కార్యక్రమంలో మదనాపురం స్వాములు నరసింహ చంద్రన్న వెంకటేశ్వర్లు,దూర ప్రాంతాల స్వాములు పాల్గొన్నారు.

## రేవంత్ సభ సక్సెస్

### హాత్ సే హాత్ సే జోడో యాత్రలో భారీగా పాల్గొన్న కాంగ్రెస్ అభిమానులు



**కురవి, ఫిబ్రవరి 10 (యదార్థవాది)** రేవంత్ రెడ్డి నిర్వహించిన హాత్ సే హాత్ సే జోడో యాత్ర సక్సెస్ సంబరాలను మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ మరిపెడలో జరిగిన రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ విజయవంతమైందని ఈ సభకు వివిధ మండలాల నుండి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్ హాజరయ్యారని తెలిపారు. కురవి మండలం నుండి ఐదు వేలకు పైగా కార్యకర్తలు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలగని శ్రీనివాస్ మండల జనరల్ జనరల్ సెక్రటరీ ఆవేరి మోహన్ రావు డోర్నకల్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు ఇస్లావ సుధాకర్, కురవి పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్ తాటియా తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ రమేష్ నాయక్ మాజీ ఎంపీటీసీ లింగ్యా నాయక్, తిర్లాపురం పార్టీ అధ్యక్షులు కనకటి వీరన్న ,నల్లెల పార్టీ అధ్యక్షులు బండి మల్లయ్య, తట్టుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్త యాకన్న, రేకుల తండా గ్రామ పార్టీ అధ్యక్షులు లాలా చంద్య తండా గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్ నాయక్ మిరియాల లక్ష్మయ్య చిన్నం గణేష్ చిన్నం శ్రీను తట్టుపల్లి సీనియర్ నాయకులు అబ్దుల్లా లచ్చిరాం తండా యువ నాయకులు చందు నాయక్ తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జుజుర్ తండా పాఠశాలగా పేరు మార్పు

### జిల్లా అధికారుల ఆదేశాలతో గ్రామ సభలో తీర్మానం



**కురవి, ఫిబ్రవరి 10 (యదార్థవాది):** జుజుర్ తండాలో ఉన్న ప్రాథమిక పాఠశాల పేరు మార్పు తీర్మానం గ్రామ సభలో మెజారిటీ వ్యక్తులచే ఎంపిక కాబడిందని స్థానికులు డాక్టర్ వీరన్న ఒక ప్రకటనలు తెలిపారు. గతంలో జుజుర్ తండాలో నిర్మింపబడి ఉన్న ప్రాథమిక పాఠశాల పేరు సోమల తండా ప్రాథమిక పాఠశాలగా తప్పుగా నమోదు కావడంతో అనేకసార్లు ఫిర్యాదు చేయగా శుక్రవారం జిల్లా విద్యాధికారుల జిల్లా పంచాయతీ అధికారి ఆదేశానుసారం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామ పరిపాలన ఇన్చార్జ్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ గ్రామ పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ఓటింగ్ నిర్వహించారని ఈ ఓటింగ్ జుజుర్ తండా గా ఉండాలని నిర్ణయించాలని వెల్లడించారు. అనంతరం పేరు మార్పు ఖరారు అయినట్లు అధికారులు వెల్లడించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు వివిధ పార్టీ నాయకులు అధికారులు యువకులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శులు.. బాధ్యతగా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



**సంగారెడ్డి, ఫిబ్రవరి 10 (యదార్థవాది)** పంచాయితీ కార్యదర్శులు బాధ్యతగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఏపీడిలు, డిఎల్పిఓలు, నారాయణఖేడ్, పటాన్చెరు నియోజక వర్గాల ఎంపీ ఓలు, ఎంపీడీవోలు, ఏపీవోలు, పంచాయతీ సెక్రెటరీలతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ప్రతి గ్రామంలో ఆక్టివ్ లేబర్లో 50 శాతం లేబర్ ను మొబ లైజేషన్ చేయాలని స్పష్టం చేశారు.ఎన్ ఎం ఎం ఎస్ ఆప్ లో మొబైల్ ద్వారా లేబర్ ఫొటోస్ తో అటెండెన్స్ అప్లోడ్ చేయాలని, సూచించారు. చేసిన పనికి సంబంధించి ప్రాపర్ గా రికార్డు చేయాలన్నారు. అప్పుడే కూలీలకు సరైన కూలీ వస్తుందన్నారు. పే ఆర్డర్స్ జనరేట్ చేయాలని సూచించారు. ఈజీఎస్ కింద ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 20 పనులుశల్ఫ్ లో ఉండాలన్నారు. లేబర్ చేయగలిగిన పనులు గుర్తించాలన్నారు. శ్రమ శక్తి సంఘాలతో చర్చించి, టెక్నికల్ అసిస్టెంట్తో అంచనా చేయించి ప్రతిపాదనలు పంపితే మంజూరు ఇస్తారని తెలిపారు. శ్రమ శక్తి సంఘాల వారిగా పనులు గుర్తించడంలో ప్రాధాన్యత నివ్వాలన్నారు.ఈనెల 18 లోగా 50 శాతం లేబర్ మొబలైజేశన్ కావాలని తెలిపారు.గ్రామపంచాయతీకి ఆదాయ వనరుగా టాంకర్ ,ట్రాలీ మారాలన్నారు. ప్రతి శుక్రవారం మొక్కలకు నీరు పట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో వారంలో కనీసం 10 ట్యాంకర్లు వినియోగించాలని, ట్యాంకర్ ద్వారా ఆదాయం రావాలని, ప్రతివారం నివేదికను డిఆర్డిఓకు అందించాలని సూచించారు. ఎ వెన్యూ ప్లాంటేషన్ పై దృష్టి సారించాలన్నారు. అర్హత గల ఆసరా పింఛన్దారులు ఎవరు మిగిలిపోరాదని, అలాంటి వారిని గుర్తించి వివరాలు సమర్పించాలని సూచించారు. నర్సరీలలో నాణ్యమైన విత్తనాలు పెట్టాలని, తొందరగా మొలవాలని, ఎక్కడైనా మొలకెత్తనట్లైతే, వాటి స్థానంలో నారు తీసుకువచ్చి పెట్టాలన్నారు.ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, సెగ్రీ గేషన్ జరగాలని, తడి చెత్త తో కంపోస్ట్ ఎరువు తయారు కావాలని, తడి పొడి చెత్త అమ్మకంతో గ్రామపంచాయతీలకు ఆదాయం సమకూరాలన్నారు. వచ్చిన ఆదాయంలో పంచాయతీ కార్మికులకు అవసరమైన నూనె, సబ్బులు తదితర వస్తువులతో కిట్ ఇవ్వాలని సూచించారు. వైకుంఠధామాలు, వైకుంఠ రథాలు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, తెలంగాణ క్రీడా ప్రాంగణాల చుట్టూ బయోఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. 18 సంవత్సరాలు పైబడిన అందరికీ కంటి వెలుగు శిబిరాలలో కంటి పరీక్షలు చేయించాలని, గ్రామపంచాయతీలలోని అర్హులకు కంటి పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, అదనపు పీడీలు, డి ఎల్ పి ఓలు, నారాయణఖే పటాన్చెరు నియోజకవర్గాల లోని ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### వాల్మీకిలను ఎస్టీల్లో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం

### కేసీఆర్, వాల్మీకి మహర్షి చిత్ర పటాలకు పాలాభిషేకం

### : మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్ద, ఫిబ్రవరి 10 (యదార్థవాది):** వాల్మీకి బోయ కులస్తులు సమైక్య రాష్ట్రంలో తీవ్ర అన్యాయానికి గురయ్యారని, వారికి న్యాయం చేసేందుకే సీఎం కేసీఆర్ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో వాల్మీకి బోయ నాయకులతో కలిసి ఆయన సీఎం కేసీఆర్, వాల్మీకి మహర్షి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడారు. 1956 నుంచి తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి బోయలు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారని ఆయన తెలిపారు. . వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేస్తూ కేంద్రానికి పంపడం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాల్మీకి బోయల విజయమని మంత్రి పేర్కొన్నారు. రిజర్వేషన్ల కల్పన వల్ల ఉమ్మడి జిల్లాలోని వాల్మీకి లకు తగిన న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా డైరెక్టర్ సాయిలు, వాల్మీకి బోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్, నాయకులు పెద్ద నరసింహ, యుగంధర్ నాయుడు, కురుమూర్తి, బుచ్చి రాములు, విజయ్ కుమార్, మద్దిగట్ల కృష్ణ, వెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సిద్ధమవుతున్న బిఎస్పి

### మేడ్చల్ జిల్లా బీఎస్పీ కార్యవర్గ సమావేశం



**బోడుప్పల్, ఫిబ్రవరి 10 (యదార్థవాది)** బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమీక్షా సమావేశం మేడిపల్లి లోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర కో ఆర్డినేటర్ గొల్ల సతీష్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్ రాష్ట్ర కార్యదర్శి శీలం అనితారెడ్డి జిల్లా ఇంచార్జి కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి మల్లేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఇటికాల అంబేద్కర్, జిల్లా ట్రెజరర్ కసుకుర్తి శ్రీహరి,మేడ్చల్,ఉప్పల్, మల్కాజ్గిరి, అసెంబ్లీ ఇంచార్జిలు, మహిళా కన్వీనర్లు, అధ్యక్షులు, కార్పొరేషన్, మండల నాయకులు బూత్, సెక్టార్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ బహుజన్ సైనికులు కదనరంగంలో దిగి తొందరగా బూత్, సెక్టార్, డివిజన్ కమిటీలు వేసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీలో నీలి జెండా ఎగుర వేయాలని అందుకు ఇప్పటినుండే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మనువాద పార్టీలు అగ్రవర్ణాల పార్టీలకు బహుజన సమాజ్ పార్టీ డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ రాజకీయ ఎత్తుగడలు చూసి వెన్నులో వణుకు పుడుతుందని అన్నారు.ప్రత్యేక దృష్టి పెట్టి అసెంబ్లీలో పెద్దదైన మేడ్చల్ అసెంబ్లీలో గెలిచే అవకాశాలు ఉన్నాయని నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి జిల్లా ని కైవసం చెసుకోవాలని పిలుపునిచ్చారు.

# సేవలందించిన వారిని నిర్వాసితులను చేస్తారా..?

### కూల్చివేత నిర్ణయాన్ని సింగరేణి వెనక్కు తీసుకోవాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**కొత్తగూడెం, ఫిబ్రవరి 10 (యదార్థవాది)** సుధీర్ఘ కాలంపాటు సింగరేణి సంస్థకు సేవలందించి పదవి విరమణ పొందిన కార్మికులను నిర్వాసితులను చేయడం సింగరేణి యాజమాన్యానికి తగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని బర్మా క్యా%శీ%పు ఏరియాలో మాజీ కార్మికులు, ఇతర నిరుపేదను నివాసముంటున్న క్వార్టర్లను, ఇదే ఏరియాలో సొంతగా నిర్మించుకున్న ఇండ్లను సింగరేణి యాజమాన్యం కూల్చివేతకు పూనుకోవడంపై అయన స్పందిస్తూ శుక్రవారం స్థానిక శేషగిరిభవన్ నందు అయన మాట్లాడారు. సింగరేణి పుట్టుక నాటినుంచి సంస్థలో పనిచేసిన వందలాది మంది మాజీ కార్మికులు, సంస్థపై పరోక్షంగా ఆధారపడిన కుటుంబాలు, మాజీ కార్మికుల వారసులు బర్మా క్యాంపు ప్రాంతంలో నివసిస్తున్నారని, ఈ ప్రాంతంపై మక్కువ పెంచుకొని వేరే ప్రాంతాలకు వలస వెళ్లలేక సంస్థ నిర్మించిన క్వార్టర్లలో నివసిస్తున్నారని, ఇదే ప్రాంతంలో కొందరు ఇండ్లు నిర్మించుకుని నివసిస్తున్నారని, వీరిని ఖాళీ చేయించే చర్యలకు యాజమాన్యం పూనుకుందన్నారు. ఈ క్వార్టర్లు, బర్మా క్యాంపు స్థలాలను సింగరేణి సంస్థకు అవసరంలేనప్పటికీ కక్ష్య సాధింపుగా క్వార్టర్లను, ఈ ప్రాంతంలోని పేదల స్థిర నివాసాలను కూల్చివేతను నిలుపుదల చేయాలనీ, లేని పక్షంలో బాధితులను సమీకరించి సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఉనికే లేని యూనియన్ ఐఎన్టియూసి

### ఐఎన్టియూసి పై విరుచుకుపడ్డ రంగనాథ్



**ఇల్లందు, ఫిబ్రవరి 10 (యదార్థవాది):** సింగరేణి ఇల్లందు ఏరియాలో ఐఎన్టియూసి పై టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ విరుచుకుపడ్డారు.పట్టుమని 10 మంది కార్యకర్తలు లేని యూనియన్ నాయకులు ఎన్నికల కోసం కలలు కంటు కల్లిబొల్లి మాటలతో గారడీ చేస్తున్నారని అయన విమర్శించారు.సొంత యూనియన్ లో కొట్లాటలతో వేజ్ బోర్డు సమస్యను కోర్టుకు తీసుకవెల్లి కార్మిక సమస్యను గాలికి వదిలిన మీరు కర్మిక సమస్యలు పరిష్కరిస్తామని అనటం దయ్యాలు వేదాలు వాల్లించినట్లు ఉంది అన్నారు. టిబిజికేఎస్ గౌరవ అధ్యక్షు రాలు కవితను విమర్శించే స్థాయి ఆ యూనియన్ నాయకులకు లేదన్నారు.దేశంలో బొఫర్స్ కుంభకోణం,రఫెల్ కుంభకోణం, బొగ్గుగనుల కుంభకోణం, ఒలంపిక్ కుంభకోణం కాంగ్రెస్ పార్టీ పరిపాలన మొత్తం కుంభకోణాల మయం అని, అలాంటి మీరు అవినీతి గురించి మాట్లాడటం అంటే అవినీతి సిగ్గుపడి తలవంచు కుంటుంది అని అన్నారు.కాంగ్రెస్ హయాంలో సింగరేణి లాభాలన్ని ఆంధ్రకు తరలించిన మీరు ఇవ్వాళ తెలంగాణ బాగు పడుతుంటే కళ్ళు మండి ఏడుస్తున్నారనీ అన్నారు.జెకే–ఓసి ప్రవేట్ చేతిలో పెట్టొద్దని మేం కొట్లడుతుంటే మీరు ప్రైవేటీకరణ అయిపోయిందని,సర్క్యులర్ వచ్చిందని తెలిసి,తెలియని మాటలతో కార్మికుల అయోమయానికి గురి చేయడం తగదన్నారు.మీ దగ్గర ఉన్న ఆ సర్క్యులర్ బైటపెట్టమని అయన సవాల్ విసురారు.ఇంకా పబ్లిక్ హియరింగ్ కూడా కానీ ప్రాజెక్ట్ మీద జోస్యం చెప్పి కార్మికులను గందరగోళం చేస్తున్నారని దుయ్యబట్టారు.ఇక ఈ దేశంలో ప్రవేటీకరణకు అజ్యం పోసిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బొగ్గు గనులను ప్రైవేట్ వారికి ఇవ్వటం మొదలు పెట్టింది కూడా కాంగ్రెస్ పార్టీయే నని, అలాంటి మీ నేతి బీరకాయ మాటలు కార్మికులు నమ్మరని ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిదనీ అన్నారు.నిన్న అసెంబ్లీ సాక్షిగా మంత్రి కేటిఆర్ సింగరేణి నీ కపాడికుంటామని చెప్పారని గుర్తు చేసారు. ఖచ్చితంగా సింగరేణి నీ కాపాడుకుంటాం అని, సింగరేణి కార్మికుల హక్కుల కాలరాసిన చరిత్రహీనులు, డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టిన వారు నీతులు చెప్పటం విడ్డూరం గా ఉందనీ విమర్శించారు.టిబిజికేఎస్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని,మళ్ళీ సింగరేణిలో గులాబీ జెండా ఎగురవేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల తరువాత మూతపడే దుకాణాల మాటలు కార్మికులు నమ్మి మోసపోవద్దని అయన కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బ్రాంచ్ సెక్రటరీలు కే.కోటిరెడ్డి, జె.వెంకటేశ్వర్లు,జిఎం కమిటీ మెంబెర్స్ గౌస్ మియా,సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## అవుకులో వైసీపీ కార్యకర్తల సమావేశం

### హాజరైన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి



**బనగానపల్లె, ఫిబ్రవరి 10 (యదార్థవాది):** అవుకు పట్టణంలోని సిబిఆర్ కాంప్లెక్సో వాలంటీర్లు గృహసారధుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,మాజీ మంత్రి రామ సుబ్బారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కాటసాని తిరుపాలరెడ్డి, చల్లా శ్రీలక్ష్మి, చల్ల విగ్నేశ్వర్ రెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చల్లా సోదరులు కలిసి పాదయాత్రగా బయలుదేరి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం చల్లా శ్రీలక్ష్మి తమ కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా బయలుదేరి సభా ప్రాంగణానికి చల్లా శ్రీలక్ష్మి చేరుకున్నారు. ఈలలు కేకలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. అనంతరం సభలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు గృహ సారథులు వాలంటీర్లు కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మరొకసారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా కుటుంబ సభ్యులు సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బండి బ్రహ్మానంద రెడ్డి, చనుగొండ్ల వల్లపురెడ్డి రామిరెడ్డి ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన జడ్పిటిసి



**మదనాపురం, ఫిబ్రవరి 10 (యదార్థవాది) :** మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామపంచాయతీ కార్మికుడు లక్ష్మీనారాయణ వివాహ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ గ్రామ నాయకులతో కలిసి హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులు లక్ష్మీనారాయణ, నందినిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు శాంతామూర్తి, డైరెక్టర్ నరసింహులు యాదవ్,నాయకులు శ్రీనివాసులు, బోయిని శ్రీను, కరగడ్ల శేఖర్,బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ నృసింహ యాగం



**భద్రాచలం, ఫిబ్రవరి 10(యదార్థ వాది) :** అహోబిలమఠం వేదికగా శ్రీ నృసింహ సేవావాహిని ఆధ్వర్యంలో లోక క్షేమం కోరుతూ అంగరంగ వైభవంగా శ్రీ నృసింహ యాగాన్ని సంస్థ వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో వందల మంది నృసింహ దీక్షాపరులు భక్తులతో కలిసి శు క్రవారం ప్రారంభించారు. మూడు రోజులు పాటు జరిగే ఈ యాగంలో ప్రతి రోజు లక్ష ఆవు పిడకలతో నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు చైతన్య స్వామి తెలిపారు. సకల దేవతా స్వరూపమైన గోవు ప్రాముఖ్యత తెలియజేయాలనే ఉద్దేశ్యంతో గత ఆరు సంవత్సరాలుగా ఈ నృసింహ యాగాన్ని చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ప్రారంభమైన యాగం భూలోక వైకుంఠాన్ని తలపించేలా ఉన్నదని ఒకవైపు నృసింహ దీక్షాపరులు నారసింహ మూల మంత్ర జపం మరోవైపు రుత్వికులతో సాగుతున్న ఈ యాగం ఎంతో మంది భక్తుల కరతాళ ధ్వనులతో ఆలయ ప్రాంగణం అంతా మారు మ్రోగి%శీ%ది. ఇంతటి మహామాన్విత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేవదేవుని కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నృసింహ సేవా వాహిని బృందం, నృసింహ దీక్షాపరులు, వేద పండితులు శ్రీనివాస శర్మ, నవీన్ స్వామి,శ్రీధర్ స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ తెలుగు దినపత్రికలు మరియు న్యూస్ ఏజెన్సీలో మీ వంతు కృషి చేస్తూ పని చేయుటకు అనుభవజ్ఞులైన సామాజిక, రాజకీయాల పట్ల అంకితభావం తో స్పందించి ప్రజా సమస్యల పై అవినీతికి వ్యతిరేకంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు జరిగే అన్యాయాల పై మరియు ముఖ్యంగా విద్య,వైద్యం, వ్యవసాయ రంగాలపై అవగాహన ఉండి ప్రభుత్వాలకు సంబంధిత అధికారులకు కనువిప్పు కలిగేలా నిజాలను నిర్భయంగా అక్షర పదజాలాలను పదును పెట్టి రాయగలిగే సామర్థ్యం కలిగిన వారు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి జిల్లాల వారిగా,మండలాల వారిగా రిపోర్టర్లు మరియు జిల్లా ఇన్చార్జి లు కావలెను.అలాగే అనుభవం గల వ్యసకర్తలకు అవకాశం ఉన్నందున వారు కూడా సంప్రదిస్తే తగిన పారితోషికం ఇవ్వబడును .ఆసక్తి గల వారు మి యొక్క వివరాలు దిగువ ఇవ్వబడిన మెయిల్ ఐడికి పంపగలరు.

**సంప్రదించండి ఉదయం 11 నుండి సా 5 వరకు మాత్రమే.**

**Mobile:9391666756**
**E-mail: nia.editor1969@gmail.com**

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.